# సామాజిక న్యాయానికి కొండా లక్ష్మణ్ స్ఫూర్తితో పోరాడాలి

## తాటిపాముల వెంకట్రాములు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట స్ఫూర్తితో సామాజిక న్యాయం సాధించేందుకు ఐక్యంగా పోరాడాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఆయన 12వ వర్ధంతి సందర్భంగా శనివారం వరంగల్ గోపాల స్వామి గుడి జంక్షన్ వద్ద ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగిస్తూ స్వాతంత్ర పోరాటంలో, నిజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో బాపూజీ పాత్ర మహోన్నతమైనదన్నారు. చేనేత తదితర చేతి వృత్తుల అభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శాసనసభలో గళమెత్తి, రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవినే త్రుణ ప్రాయంగా వదిలిన నిస్వార్థ నాయకుడన్నారు. తొలి, మలి దశ ఉద్యమాలలో వారు చేసిన కృషి ఎనలేనిదన్నారు. నిస్వార్థ, నిరాడంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. 78 ఏళ్ల స్వాతంత్రం అనంతరం కూడా సామాజిక న్యాయం అందని ద్రాక్షగానే మిగిలిందని, రాజ్యాంగం ఆశించిన సామాజిక న్యాయం ఇంతవరకు బడుగు బలహీన వర్గాలకు లభించలేదని, అందుకు ఈ వర్గాలు సంఘటిత శక్తిగా ఎదగకపోవడమే కారణమన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చెప్పిన విధంగా మహాత్మా పూలే, అంబేద్కర్ మార్గంలో సామాజిక న్యాయ సాధన కోసం పోరాడాలని, అదే ఆయనకు నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదని వెంకట్రాములు అన్నారు. ఈ కార్యక్రమంలో లింగబత్తిని యాదగిరి, కూచన సారయ్య, కె. రామకృష్ణ, గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



**వరంగల్ వాయిస్, పరకాల :** స్వరాష్ట్ర సాధన ఉద్యమం కోసం సొంత ఆస్తులు త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిర స్మరణీయమని పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పరకాలలో వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలిదశ ఉద్యమాల కేంద్రం కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర ఎనలేనిదని అన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వొదులుకున్న నిజమైన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ కోసం కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల నిర్వహణకు జలదృశ్యంలోని ఆయన ఇంటిని దారాదత్తం చేసిన నిబద్ధత కలిగిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. తెలంగాణ సమాజం కోసం జీవించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ కోసం, బహుజన వర్గాల హక్కులు, రాజ్యాధికారం కోసం పోరాడిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు.

## స్వరాష్ట్ర ఉద్యమానికి చిరునామా కొండా లక్ష్మణ్

### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి చిరునామా కొండా లక్ష్మణ్ బాపూజీ అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నాయకులు మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలిదశ ఉద్యమాల కేంద్రం కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వొదులుకున్న నిజమైన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. తెలంగాణ కోసం కేసీఆర్ నాటి టీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల నిర్వహణకు జలదృశ్యంలోని ఆయన ఇంటిని కేటాయించిన నిబద్ధత కలిగిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్ ముదిరాజ్, కార్పొరేటర్ సంకు నర్సింగ్, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, సదాంత్, కోటేశ్వర్ రావు, విక్రమ్, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, నాయకులు నయీమోద్దీన్, సుంచు కృష్ణ, పరుశురాములు, విజయ్, రాజు, శ్రీధర్ రావు, జానకి రాములు, మహమూద్, కిట్టు, ప్రణయ్, మహేష్, రఘు, హసన్‌పర్తి మండల నాయకులు పావుశెట్టి శ్రీధర్, రజినీకాంత్, కుమారస్వామి, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, గంద్రకోట రాకేష్ యాదవ్, వీర స్వామి పాల్గొన్నారు.

## బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం



**వరంగల్ వాయిస్, సంగెం :** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను సంగెం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో ఆయన చిత్రపటానికి పద్మశాలి సంఘం అధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంగెం మండలం పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల నరహరి, సంగెం గ్రామ పద్మశాలి అధ్యక్షుడు బిట్ల సత్యనారాయణతో కలిసి మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి తరం ఉద్యమకారులు, మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో రాజీపడకుండా, హైదరాబాదు నడి ఒడ్డున జలదృశ్యంలోని తన సొంత భూమిని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఆశయంగా పోరాటంలో ప్రజలందరి నిలువ నీడ కోసం తృణప్రాయంగా ఇచ్చిన తెలంగాణ పోరాట యోధుడని కొనియాడారు. మూడు తరాల ఉద్యమ నాయకుడు, తెలంగాణ శ్వాసగా తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ కోసం మంత్రి పదవిని 1969లో త్యాగం చేసి 90 ఏళ్ల వయసులో జంతర్ మాతర్ వద్ద ఎముకలు కొరికే చలిలో దీక్ష చేసిన గొప్ప తెలంగాణ వాది అని అన్నారు. అలాంటి ఎందరో త్యాగాలు తుదకు మనందరం పోరాడితేనే ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. తెలంగాణ గాంధీ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మన పద్మశాలి ముద్దుబిడ్డ కావడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు ఇప్పకాయల రమేష్ బాబు, విజయ ప్రకాష్, మనోహర్, పేరాల లక్ష్మీ నరసయ్య, అందే కృష్ణమూర్తి, కందగట్ల సంపత్, బిట్ల శ్రీనివాస్, రామకృష్ణ, లక్ష్మణ్, తిరుపతి, వేణు, ప్రసాద్, కటకం భిక్షపతి, కోదాటి సత్యం, నల్ల రాజు, శివశంకర్, పులిపాటి మధుసూదన్ పాల్గొన్నారు.

## పాలకుర్తిలో..



**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ కారుడు, తెలంగాణ జాతిపితగా పిలవబడ్డ పద్మశాలి ముద్దుబిడ్డ మాజీ మంత్రి స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గూడూరు చేనేత సహకార సంఘం చైర్మన్ రచ్చ కృష్ణమూర్తి, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మాచర్ల సారయ్య, ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్ లు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలితరం ఉద్యమకారులు, మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో రాజీపడకుండా హైదరాబాదు నడి ఒడ్డున జలదృశ్యంలోని తన సొంత భూమిని తృణప్రాయంగా ఇచ్చిన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ గౌరవ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వర్లు, మండల పద్మశాలి సంఘం కోశాధికారి కూరపాటి సుదర్శన్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, ముఖ్య సలహాదారులు కాటబత్తిని రమేష్, రాపోలు సత్యనారాయణ, మార్గం లక్ష్మీనారాయణ, పోగు చిరంజీవి, బిర్రు సోమన్న, చిలుకమారి ఉప్పలయ్య, మాజీ అధ్యక్షులు దేవసాని కృపాకర్, మాచర్ల పుల్లయ్య, చిలుకమారి శ్రీధర్, ఎనగందుల శ్రీనివాస్, గౌరయ్య, కామారపు సునీల్, శ్రీరామ్ వెంకటేశ్వర్లు, బిర్రు వెంకటేశ్వర్లు, మార్గం సాయి సందీప్, శ్రీను, చిలుకమారి వాసుదేవ్, మార్గం సతీష్, చిలుకమారి వరప్రసాద్, కోడం సాయిరామ్, అంజితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాలకు అండా కొండా లక్ష్మణ్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు అంటేనే ఉద్యమాలకు చిరునామా అని పద్మశాలి సంఘం మండల నాయకుడు వంగరి సాంబయ్య అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ నిజాం వ్యతిరేక ఉద్యమం, వందేమాతర ఉద్యమం ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, దళిత బహుజన ఉద్యమం వీటన్నిటికీ అండగా జెండాగా నిలిచిన వారు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. పద్మశాలి కుల బాంధవులు చిందం రవి, వడ్డేపల్లి శ్రీనివాస్, ఆడెపు అశోక్, బాసని మార్కండేయులు, కందగట్ల సంతోష్, మార్త సుమన్, నామని భద్రయ్య, సామల రమేష్, కొండ బత్తుల తరుణ్, ప్రపంచరెడ్డి, ఎండీ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట మండల కేంద్రంలో..



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చేనేత జౌళి శాఖ మాజీమంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ కారుడు, తెలంగాణా జాతిపితగా పిలవబడ్డ పద్మశాలి ముద్దుబిడ్డ స్వర్గీయ కొండా లక్ష్మణ్" బాపూజీ వర్ధంతి వేడుకలను శనివారం పద్మశాలి కుల బాంధవులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, అధికార ప్రతినిధి చిందం రవి, బాబుజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బాపూజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మారపల్లి కట్టయ్య, నాయకులు బాసని రవి, మార్కండేయ, చంద్రమౌళి, మాదిరెడ్డి ప్రపంచ రెడ్డి, వరదరాజు, ఎండీ సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీవిల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కందుకూరి కృష్ణ



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండల కేంద్ర ఫ్రీవిల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కందుకూరి కృష్ణమా చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం రేగొండ మండల కేంద్రంలో ఫ్రీవిల్ యూత్ ఆధ్వర్యంలో గత 17ఏళ్లుగా ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫ్రీవిల్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీని పద్మశాలి సంఘం నాయకులు, గౌరవ అధ్యక్షుడు నామాల రమేష్ ఆధ్వర్యంలో యువత ఎన్నుకున్నారు. కాగా, ఫ్రీవిల్ యూత్ అధ్యక్షుడిగా కందుకూరి కృష్ణా మాచారి ఏకగ్రీవంగా కమిటీ సభ్యుల మేరకు నియామకం జరిగినట్లు నామాల రమేష్ తెలిపారు. అలాగే ఉపాధ్యక్షుడిగా సామల సాంబయ్య నియామకమైనట్లు వారు పేర్కొన్నారు. కాగా, నూతనంగా ఫ్రీవిల్ యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన కృష్ణమాచారి తనపై నమ్మకంతో యూత్ సభ్యులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తన వంతు సహాయం యూత్ క్లబ్ కు అందజేస్తానని ఆయన పేర్కొన్నారు.